జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శనివారం 06 సెప్టెంబర్ 2025 పేజీలు : 14



10 లో..



## గంగమ్మ ఒడికి.. గణపయ్యలు

---

ఓ వైపు దైవభక్తి...
## మరోవైపు సామాజిక బాధ్యత

2 లో..

మట్టి గణపతి నిమజ్జనోత్సవంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్



మిర్యాలగూడ, సెప్టెంబర్ 05,(ప్రజాజ్యోతి):

---

కన్నుల పండువగా ముక్తాపూర్ గణనాథుడి
## శోభాయాత్ర



భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 5,(ప్రజాజ్యోతి)

మున్సిపాలిటీలోని ముక్తాపూర్ గ్రామంలో డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం రోజున నిమజ్జన్న శోభాయాత్ర కన్నుల పండువగా వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తిశ్రద్ధలతో యువతి యువకులు లయబద్దంగా నృత్యాలు చేస్తూ, డీజే శబ్దాల మధ్య విచిత్ర వేషధారణలతో గణేశుడిని వీధుల్లో ఊరేగించారు. గణేశుడి శోభాయాత్రను తిలకించేందుకు వచ్చిన భక్తజనంతో అనంత వీధులు కిక్కిరిసిపోయాయి. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు పోతగాళ్ల రవీందర్, కొండమడుగు లింగస్వామి, నరేందర్, బాలరాజు, నవీన్, శ్రీకాంత్, గిరి, ఆనంద్, లింగస్వామి, కిరణ్, శేఖర్, నర్సింహ, బాలరాజు, ప్రవీణ్, పి.శ్రీకాంత్, శ్రీకాంత్, కిషన్, భాను, భాను ప్రకాష్, ప్రభాకర్, ప్రసాద్, పి.తరుణ్ గ్రామ ప్రజలు మహిళ భక్తులు తదితరులు పాల్గొన్నారు.



---





పూర్తి 9లో

## సాగర్ కాలువలో తండ్రి కొడుకులు గల్లంతు

---

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న లారీ సీజ్



వార్త 2లో

---

## గణపయ్య బై..... బై
-ఘనంగా గణేష్ నిమర్జన కార్యక్రమం

గుండాల సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి):

గుండాల మండలంలోని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి నిమర్జనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని చెరువులో ప్రశాంత వాతావరణంలోగణనాథుని నిమజ్జనం చేశారు. నిమజ్జన కార్యక్రమాన్ని కొలిపాక మల్లయ్య నల్ల శీను కొలిపాక శీను పండుగ శీను సూదగాని హరికృష్ణ గౌడ్ పండుగ ఉపేందర్ నల్ల యాదగిరి మరియు కాలనీ మహిళలు పర్యవేక్షణలో నిమజ్జన కార్యక్రమం జరిగింది. ఈ నిమర్జనం కార్యక్రమంలో సాయి , చరణ్ , మనివేస్, చేతన్, శశి, అభిలాష్ ,తేజ శ్రీ, కీర్తన, ప్రీతి, సౌమ్య, వెన్నెల, రేవతి,తదితరులు పాల్గొన్నారు.



---

2 లో..

## గంగకు చేరిన దీపకుంట గణనాథుడు

ఘనంగా ఊరేగింపులతో దీపకుంట గణేష్ నిమజ్జనం
డప్పు చప్పుళ్ళు
యువత,మహిళలు చిందులు
కోలాటాలతో కోలాహలంగా గణేష్ నిమజ్జనం



# గంగకు చేరిన దీపకుంట గణనాథుడు

## ఘనంగా ఊరేగింపులతో దీపకుంట గణేష్ నిమజ్జనం

## దప్పు చప్పుళ్ళ యువత,మహిళలు చిందులు కోలాటాలతో

## కోలాహలంగా గణేష్ నిమజ్జనం

**నల్గొండ రూరల్ సెప్టెంబర్ 5 ( ప్రజా జ్యోతి)**

నల్గొండ మండలంలోని దిపకుంట గ్రామంలో రామాలయం వద్ద గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహం వద్ద నిమజ్జనం సందర్భంగా శుక్రవారం స్థానికులు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం దీపకుంట గ్రామంలో వీధుల్లో శోభాయాత్ర వైభవంగా ప్రారంభమైంది యువకుల నృత్యాలు దప్పు చప్పుళ్ళ బాణాసంచా మహిళల కోలాటాలతో, దాన్సులతో వినాయక నిమజ్జన ఊరేగింపు కోలాహలంగా మారింది వందలాదిమంది భక్తులు నిమజ్జనంలో పాల్గొని ఆనందోత్సవాలు వ్యక్తం చేశారు. అనంతరం పట్టణంలోని ప్రధాన ద్వారం నుండి కమిటీ సభ్యులందరూ కలిసి గణనాథుని గంగకు చేర్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మాదరి కోటేష్ , బోగరి రామకృష్ణ, తెలగమల్ల సైదులు, వల్కి రవి, నామ వెంకన్న, సరిపల్లి దాసు, చింతపల్లి రవి ,ఎన్నమల్ల శ్రీను, శేఖర్,నామ శ్రీను, మధు, గోలి సతీష్,నామ వెంకట్ వల్కి యోగేష్ చింటు, తరుణ్, గణేష్, నిఖిల్, సాయి, ప్రదీప్ ,బోగరి రంజిత్,మణికంఠ, నామ పెద్దలు ,మాదరి చిన్న అంజయ్య, మరియు మహిళలు మౌనిక, కల్పన, మీన్ను ,శారద,రాజేశ్వరి, కవిత, వరమ్మ, సంపూర్ణ, సక్కుబాయ్, రాధిక ,స్వాతి, రమణ ,సుమలత,రజిత పాల్గొన్నారు.

# ఓ వైపు దైవభక్తి... మరోవైపు సామాజిక బాధ్యత

## మట్టి గణపతి నిమజ్జనోత్సవంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 05,(ప్రజాజ్యోతి):**

వినాయక నవరాత్రి మహోత్సవాలలో దైవభక్తితో పాటు, సామాజిక పర్యావరణ పరిరక్షణ అంశం మిళితమై ఉందని తనదైన శైలిలో నిరూపించాడు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్). మిర్యాలగూడ పట్టణంలో పలు వార్డులలో ఏర్పాటుచేసిన వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన ప్రసాదవితరణ కార్యక్రమంలో పాల్గొని, భక్తులకు స్వయంగా వడ్డించారు. రెడ్డి



కాలనీలోని స్థానిక కోదండ రామాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయక విగ్రహ నిమజ్జనోత్సవం లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. నవరాత్రుల్లో చివరి యంకంగా గణేష్ విగ్రహానికి ప్రత్యేక పూజాది కాలు నిర్వహించి, అనంతరం ఆలయ ప్రాంగణంలో విగ్రహాన్ని పంచామృతాలతో, మంచినీళ్లతో నిమజ్జనోత్సవ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అదే మట్టితో ఆలయ ప్రాంగణంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమం ద్వారా భక్తితో పాటు పర్యావరణ పరిరక్షణ ఇమిడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, డిటిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, గుడిపాటి నవీన్, రంగారావు, మందడి రవీందర్ రెడ్డి, రంగా శ్రీధర్, గార్లపాటి పండిత్ రెడ్డి, బొజ్జ మోహన్ రెడ్డి, బండారు నరసింహ, నామిరెడ్డి రమేష్ రెడ్డి, కిషోర్ రెడ్డి,పసుపులేటి రాజు,ఒరుగంటి శివ, సముద్రాల మదన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణా చేస్తున్న లారీ సీజ్

**హుజూర్ నగర్ , సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి):**

అనుమతుల లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న లారీని పట్టుబడి చేసి కేసు నమోదు చేసిన ఘటన శుక్రవారం మండల పరిధిలోని వేపాలసింగారంలో చోటు చేసుకుంది. సిఐ చరమంద రాజు తెలిపిన వివరాల ప్రకారం వేపల సింగారం గ్రామంలో అనుమతులు లేకుండా ఇసుక రవాణా జరుగుతుందన్న నమ్మదగిన సమాచారం మేరకు తన సిబ్బందితో కలిసి తనిఖీ చేయగా



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని గుర్తించి,ఇసుక లారీ డ్రైవర్, యజమానిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఆయన తెలిపారు.

# జ్ఞానాన్ని బోధించే గొప్ప వ్యక్తి గురువు

**నాంపల్లి, సెప్టెంబర్,05(ప్రజా జ్యోతి):**

ఉపాధ్యాయ దినోత్సవం, సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా మండలంలోని దామెర లో ప్రభుత్వ ఉపాధ్యాయులు, సామాజిక కార్యకర్త గురిజ మహేష్ ఆధ్వర్యంలో పెట్లోజు శరత్ తల్లి ఉమాదేవి జ్ఞాపకార్థం పాఠశాలకు అందజేసిన ఆర్థిక సహకారంతో పాఠశాల ఉపాధ్యాయులందరినీ విద్యార్థులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ దేశానికి అందించిన సేవలను విద్యార్థులకు వివరించి, ఉపాధ్యాయుల సేవలను విద్యార్థులు గుర్తించి వారిని తగిన విధంగా గౌరవించాలని, విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానానికి ఎదిగి తల్లిదండ్రులను మంచిగా చూసుకొని తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చి దేశాభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందా రాజశేఖరం, ఉపాధ్యాయులు యాదయ్య, ఇమామ్, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఖైరతాబాద్ గణపతికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు

## దేశంలో ఎక్కడా లేనివిధంగా మండపాలకు ఉచిత కరెంట్ అందిస్తున్నామన్న ముఖ్యమంత్రి

## 71 ఏళ్లుగా ఉత్సవాలు నిర్వహిస్తున్న కమిటీకి అభినందనలు

## హైదరాబాద్ మత సామరస్యానికి ప్రతీక అని వ్యాఖ్య

## శనివారం జరగనున్న నిమజ్జనానికి ప్రభుత్వం భారీ ఏర్పాట్లు

**హైదరాబాద్,**

గణేశ్ నిమజ్జనానికి ఒకరోజు ముందు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం నాడు హైదరాబాద్‌లోని ప్రసిద్ధ ఖైరతాబాద్ బడా గణేశ్ ను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే దానం నాగేందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ఖైరతాబాద్ గణపతి ఉత్సవాలు 71 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం గొప్ప విషయమని అన్నారు. దేశవ్యాప్తంగా ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవాలకు ప్రత్యేక గుర్తింపు తెచ్చిన ఉత్సవ కమిటీని ఆయన అభినందించారు. తమ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా గణేశ్ మండపాలకు ఉచిత విద్యుత్‌ను అందిస్తోందని, దేశంలో ఏ రాష్ట్రంలోనూ, ఏ నగరంలోనూ ఇలాంటి సౌకర్యం కల్పించలేదని ఆయన పేర్కొన్నారు. భక్తులు ఎలాంటి ఆటంకాలు లేకుండా భక్తిశ్రద్ధలతో వేడుకలు జరుపుకోవాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసు కున్నట్లు తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తున్నట్లు రేవంత్ రెడ్డి వివరించారు. హైదరాబాద్ నగరం అన్ని మతాలను గౌరవిస్తూ మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తోందని ఆయన కొనియాడారు. శనివారం జరగనున్న నిమజ్జన కార్యక్రమాన్ని కూడా భక్తిశ్రద్ధలతో, జాగ్రత్తగా పూర్తిచేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ట్యాంక్ బండ్ సహా ఇతర ప్రాంతాల్లో నిమజ్జనం కోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తిచేసిందని ఆయన వెల్లడించారు. ఆగస్టు 27న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తొలి పూజతో ఈ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ ఏడాది 'విశ్వశాంతి మహాశక్తి గణపతి' పేరుతో 69 అడుగుల ఎత్తు, 28 అ డుగుల వెడల్పుతో మట్టి, స్టీల్, వరి పొట్టుతో రూపొందించిన ఈ భారీ విగ్రహాన్ని దర్శించుకోవడానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. గురువారంతో స్వామివారి దర్శనం ముగిసింది. ప్రస్తుతం, ఈ భారీ విగ్రహాన్ని హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనం చేసేందుకు అధికారులు, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి.



# మహాత్మా గాంధీ జాతీయ సేవా అవార్డు 2025 కి ఎంపికైన బత్తుల గణేష్

– ఆర్టీఐ ఫోరం కార్యక్రమాల ద్వారా ఎంపిక

– అవార్డు ప్రకటించిన జీవన్ జాగృతి సేవ సంస్థ -ఇండియా

రామన్నపేట, సెప్టెంబర్ 05 ప్రజా జ్యోతి



మండలంలోని కొత్తగూడెం (లక్ష్మాపురం) గ్రామానికి చెందిన బత్తుల గణేష్ ఆర్టీఐ ఫోరం ఫౌండర్ మరియు చైర్మన్ గా పలు కార్యక్రమంలో పాల్గొంటూ, మహాత్మా గాంధీ జాతీయ సేవా అవార్డు 2025 అవార్డుకి ఎంపికైనట్లు ఒక ప్రకటనలో తెలియజేశారు. దేశ వ్యాప్తంగా జీవన్ జాగృతి సేవా సంస్థ–ఇండియా వారు అవార్డుల ప్రధానోత్సవం సందర్భంగా దేశ వ్యాప్తంగా విశిష్ట సేవా పురస్కారాలు -2025 నామినేషన్లో సమాచార హక్కు చట్టం-2005 పై తెలంగాణ రాష్ట్రంలో సామాజిక సంక్షేమం, పారదర్శకత మరియు సహజ సాధికారత పట్ల అత్యుత్తమ అంకితభావం మరియు విలువైన సహకారాలకు గుర్తింపుగా, ఆర్టీఐ ఫోరం వ్యవస్థాపకులు మరియు అధ్యక్షుడుగా అవినీతి పై పోరాడుతూ, చట్టం అమలు కోసం, పౌరుల హక్కులను సమర్పించి, జవాబుదారీతనం ప్రోత్సహించి, చురుకైన పౌర భాగస్వామ్యం ప్రేరేపించి, అవగాహన వ్యాప్తి చేయడంలో, సంస్థలకు మద్దతు ఇవ్వడంలో, న్యాయం కోసం పని చేయడంలో, అవిశ్రాంత కృషికి నిజమైన నాయకత్వం, బాధ్యత, నిజాయితీ, సమగ్రత, దృఢ సంకల్పంతో సేవలు అందించినందుకు గాను మహాత్మా గాంధీ జాతీయ సేవా అవార్డు-2025 అవార్డుకి ఎంపిక చేసినట్లు సంస్థ ఫౌండర్ మరియు డైరెక్టర్ ప్రదీప్ కుమార్ శర్మ సమాచారం అందజేసినట్లు తెలిపారు. ఈ అవార్డును ఈ నెల 25 వ తేదీన ఢిల్లీలో జరిగే అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో అందుకోనున్నట్లు గణేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## ఈద్-ఎ-మిలాద్-ఉన్-నబి సందర్భంగా హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో పండ్లు బ్రెడ్ పంపిణి



భువనగిరి,సెప్టెంబర్ 5

(ప్రజాజ్యోతి)ప్రపంచ మానవాళికి మార్గ దర్శకులు హజరత్ మహమ్మద్ ముస్తఫా సల్లలాహు అలైహివ సల్లం జన్మదిన సందర్భంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్ అహ్మద్ ప్రధాన కార్యదర్శి ఎండీ ఇస్తియాక్ అహ్మద్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి లోని రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ ప్రపంచం మానవాళికి మార్గ దర్శకులు(ప్రేమ,శాంతి సౌహార్దం,మానవతా విలువలను,బోధించిన ప్రవక్త మహమ్మద్ గారి అడుగు జాడల్లో యువత నడవాలని అన్నారు.అలాగే ఈ పవిత్ర దినం మన జీవితాల్లో శాంతి, ఐక్యత,సంతోషాలు నింపాలని అన్నారు.ఈ కార్యక్రమం లో మైనారిటీ నాయకులు,ఆబెద్ అలీ,అమర్ భాయ్ ఎండీ షానూర్,సయ్యద్ ఆమెర్ ఎండీ బబ్లు,ఎండీ వసీమ్ ఆదిల్,షకీల్ తదితరులు పాల్గొన్నారు.



# తగ్గిన జిఎస్టితో మధ్యతరగతి వారికి ఎంతో మేలు

రామన్నపేట సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి



కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని రెండు స్లాబులుగా మార్చడం వలన మధ్యతరగతి ప్రజానీకానికి ఎంతో మేలు జరుగుతుందని ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య పేర్కొన్నారు. శుక్రవారం నాడు స్థానిక సుభాష్ విగ్రహం వద్ద మండల పార్టీ అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం మాట్లాడుతూ ఈ దేశంలో పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. జీఎస్టీ లో గతంలో నాలుగు స్లాబులుగా 5% 12% 18% 28% ఉన్న జీఎస్టీ ని 5% 18% చేయడం వల్ల నిత్యవసర వస్తువుల ధరలు తగ్గుతాయని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తాటిపాము శివకృష్ణ,మండల ప్రధాన కార్యదర్శి జంగిలి సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షులు బట్టే రమేష్, మండల కార్యదర్శి రేపాక లింగస్వామి, బిజెపి సీనియర్ నాయకులు గోపగోని ధర్మరాజు, బెల్లి లింగస్వామి, ముగ్గు నరసింహ, ఏనూతుల సురేష్,సురేష్, సుధీర్ ,సైదులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది

నార్కట్ పల్లి, సెప్టెంబర్ 5( ప్రజా జ్యోతి):



రూపని వెంకన్న లత మనవరాలు వైష్ణవి జన్మదిన సందర్భంగా వారి తల్లిదండ్రులు రూపనీ రాజు - రాధిక దంపతులు ప్రతినిత్యం నిరుపేదలకు, నిస్సహాయులకు, బాటసారులకు భిక్షాటన చేసే వారికి మనం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు దైద నాగరాజు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నా కూతురు మొదటి పుట్టినరోజున ఫంక్షన్ హాల్ లో కాకుండా నిరుపేదల మధ్య అన్నదానం చేయాలన్న సంకల్పంతో దైద నాగరాజు మంచి మనసున్న వ్యక్తితో అన్నదానం చేయాలన్న నా కల ధన్య మన్నారు. అనంతరం నాగరాజును శాలువాలతో సన్మానించారు.

# జీఎస్టీ తగ్గింపు నిర్ణయం హర్షనీయం

బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబు

తుంగతుర్తి, సెప్టెంబర్ 5,(ప్రజా జ్యోతి):



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకున్నటువంటి జిఎస్టి తగ్గింపు నిర్ణయంతో పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని బిజెపి పార్టీ సూర్యపేట జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటనలు మాట్లాడుతూ...నిత్యవసర వస్తువులు ధరలు పేద ప్రజలకు అందుబాటులో ఉంటాయని ఇది పేదలకు ఎంతో మేలు చేస్తుందని అన్నారు. జీఎస్టీ గురించి తప్పుడు ప్రచారాలు చేసిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు తగ్గింపు తో రాష్ట్రాల ఆదాయం కోల్పోతుందని విమర్శిస్తున్నారని కానీ పేదవారికి ధరలు అం దుబాటులో ఉంటాయని ఆలోచించలేకపోతున్నారన్నారు. జీఎస్టీ తగ్గింపు ద్వారా మోడీ ప్రజలకు దసరా దీపావళి కానుక అందించారన్నారు.

## ప్రైవేట్ ఉపాధ్యాయుడు రాంబాబు కు సన్మానం

నడిగూడెం, సెప్టెంబర్ 5, ప్రజా జ్యోతి: ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శుక్రవారం హుజుర్ నగర్ పట్టణం లో ఏర్పాటు చేసిన ఉత్తమ ప్రైవేట్ ఉపాధ్యాయులు సన్మాన కార్యక్రమం లో మండలం లోని శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ లో ఉపాధ్యాయుడు గా పని చేస్తున్న మందుల రాంబాబు ను తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నాగరాజు యాదవ్ సన్మానించి జ్ఞాపిక అందించారు.ఈ సన్మాన కార్యక్రమం లో అసోసియేషన్ రాష్ట్ర నాయకులు నాగమణి, జిల్లా అధ్యక్షులు నాగరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# శివ సాయి నగర్ లో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

నవరాత్రుల సందర్భంగా అన్నదానం పుణ్యకార్యం

కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు



కోదాడ టౌన్, సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి):

కోదాడ పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్ శివ సాయి నగర్ లో గణపతి నవరాత్రి ఉత్సవాలు కనుల పండువగా కమిటీ సభ్యులు నిర్వహిస్తున్నారు. శుక్రవారం స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాల అనంతరం లడ్డు వేలంపాట నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు స్వామి వారికి పూజలు చేసి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, సీనియర్ నాయకులు గుళ్లపల్లి సురేష్, మాజీ కౌన్సిలర్ కర్రీ శివా, సుబ్బారావు, మాజీ ఎంపీపీ బొలిశెట్టి నాగేంద్రబాబు, మేళ్లచెరువు హనుమంతరావు, మునగ నాగేశ్వరరావు, రవి, ఎల్లయ్య, కొమ్మినేని నాగేశ్వరరావు తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన మహనీయుడు డాక్టర్ సర్వేపల్లి

**ఉపాధ్యాయులు సమాజ నిర్మాతలు**

**సర్వేపల్లి ఆదర్శాలను నేటి యువతరం ఉపాధ్యాయులు పాటించాలి**

**గురు పూజోత్సవం నిర్వహించిన కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం**

**అభినందనీయులుఎక్సైజ్ జాయింట్ కమిషనర్ సోమిరెడ్డి**



**కోదాడ టౌన్, సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి):**

ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన మహనీయుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ అని ఎక్సైజ్ జాయింట్ కమిషనర్ సోమిరెడ్డి అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని పెన్షనర్స్ అసోసియేషన్ భవనంలో కోదాడ పెన్షనర్స్ యూనిట్ ఆధ్వర్యంలో యూనిట్ అధ్యక్షుడు వేనెపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన గురుపూజోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సర్వేపల్లి ఉపాధ్యాయ వృత్తి నుండి దేశ అత్యున్నతమైన పదవి రాష్ట్రపతి పదవి అధిరోహించిన ఆదర్శ గురువు అన్నారు. ఉపాధ్యాయులు సమాజ నిర్మాతలు అన్నారు. గురుపూజోత్సవం నిర్వహించిన కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం అభినందనీయులన్నారు రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య మాట్లాడుతూ ప్రతి ఏడాది విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో గురుపూజోత్సవం సందర్భంగా విశ్రాంత సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులను సన్మానిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా రిటైర్డ్ అయినా వారితో పాటు సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుదర్శన్ రెడ్డి, బొల్లు రాంబాబు, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జగన్ మోహన్ రావు కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు కార్యదర్శి రఘువర ప్రసాద్ భ్రమరాంబ స్వరూపారాణి ,తిరుపతమ్మ, మల్లెంపల్లి వెంకటేశ్వర్లు ,కే నర్సయ్య జీ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణ భారతి ట్రస్టు సేవలు అభినందనీయం



**కోదాడ టౌన్,సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి):**

గణేష్ శోభాయాత్రకు వచ్చే భక్తుల దాహార్తిని తీర్చేందుకు స్వర్ణ భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో మినరల్ వాటర్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తాలో స్వర్ణ భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్ని పార్టీల నాయకులు అధికారులతో కలిసి గణేష్ నిమజ్జన భక్తులకు ఏర్పాటుచేసిన మినరల్ వాటర్ పంపిణీ శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. సమాజ శ్రేయస్సు కోసం స్వచ్ఛందంగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్న ట్రస్టు సభ్యులను ఈ సందర్భంగా వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు నీలా సత్యనారాయణ, సెక్రటరీ చారుగండ్ల ప్రవీణ, రాజశేఖర్, ఓరుగంటి కిట్టు, చెన్నకేశవరావు, పైడిమర్రి సత్తిబాబు, సుంకర లింగారెడ్డి, బందారు శ్రీనివాసరావు, ఓరుగంటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న ఛత్రు నాయక్




ఉద్యోగ ప్రస్థానం

**గరిడేపల్లి,సెప్టెంబర్ 05(ప్రజా జ్యోతి):**

విద్యా బోధనలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం గురుపూజోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల ను అందించింది.భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరిం చుకొని రాష్ట్ర ప్రభుత్వం రవీంద్ర భారతిలో గురుపూజోత్సవ 2025 - పురస్కారాలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా గరిడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీనియర్ గెజిటెడ్ ప్రధానోపాధ్యా యుడి గా,మండల విద్యాధికారి గా విధులు నిర్వహిస్తున్న పానుగోతు ఛత్రు నాయక్ తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్నారు.నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం తక్కెళ్లపాడు తండ గ్రామంలో పానుగోతు సైదులు నాయక్ లక్ష్మీబాయి దంపతులకు జన్మించారు.అట్టడుగు వర్గాల నుండి వచ్చి అందరూ ఉపాధ్యాయులు,విద్యార్థులు,వారి తల్లిదండ్రులతో కలివిడిగా ఉంటూ కర్తవ్యాన్ని నిర్వర్తించారు.ప్రతి పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచుతూ పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేశారు.మండల, జిల్లా స్థాయి లో ప్రధానోపాధ్యాయులుగా/మండల విద్యాధికారిగా ఉమ్మడి నల్లగొండ,ప్రస్తుత సూర్యాపేట జిల్లాలో పలుమార్లు ఉత్తమ అవార్డులు అందుకున్నారు. తాను పని చేసిన ప్రతి ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించే విధంగా ప్రేరేపించారు.సుమారు 6000 మొక్కలను నాటడం జరిగింది.

26 మార్చి 1997 లో నల్గొండ జిల్లా రామన్న పేట మండలం పల్లివాడ గ్రామంలో యూపీఎస్ పాఠశాలలో మొదలు పెట్టి 1999 నుండి 2003 మే వరకు మిర్యాలగూడ ఎన్ఎస్ పి క్యాంపు యూపీఎస్సీ పాఠశాల, 2003 జూన్ నుండి 2005 జూలై వరకు సూర్యాపేట జిల్లా చిలుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడి గా,2005 జూలై నుండి 2009 జూన్ వరకు నల్గొండ జిల్లా నిడమనూరు మండలం ముకుందాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడిగా,మండల విద్యాధికారి గా,2009 జూలై నుండి 2015 జూన్ వరకు నల్గొండ జిల్లా వేములపల్లి మండలం శెట్టి పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడి గా,మండల విద్యాధికారి,వేములపల్లి, మిర్యాలగూడ కస్తూరి భా గాంధీ బాలికల పాఠశాలకు స్పెషల్ ఆఫీసర్ గా,2015 జూలై నుండి 2023 సెప్టెంబర్ వరకు సూర్యాపేట జిల్లా మఠంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యుడిగా,మఠంపల్లి,గరిడేపల్లి, పాలకీడు,నేరేడుచర్ల మండలాలకు సుదీర్ఘకాలం విద్యాధికారిగా పనిచేశారు. 2023 సెప్టెంబర్ నుండి ప్రస్తుతం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా మండల విద్యాధికారిగా విధులు నిర్వహిస్తున్నారు.ఆయనకు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా ప్రకటించడంతో ఉపాధ్యాయులు, పలువురు ప్రశంసలు తెలిపారు. విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ అంటేనే రైతులకు కష్టాలు



**గుండాల సెప్టెంబర్ 05(ప్రజా జ్యోతి) :**

గత పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎన్నడూ లేని యూరియా కొరత ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో మళ్ళీ మొదలైంది మాయమాటలు చెప్పి ప్రజల ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రేవంత్ రెడ్డి సర్కార్ రైతులకు కష్టాల్లో ముంచిందని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి అన్నారు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను అన్ని రకాలుగా మోసం చేసి అధికారంలోకి వచ్చి 20 నెలలు పరిపాలన పూర్తి అయిన రైతులకు యూరియా లేక పరిపాలన గాలికి వదిలేసి పైరవీలకే పని చేస్తున్న మంత్రులు రాష్ట్రంలో పరిపాలన స్తంభించిందని అన్నారు రాష్ట్రంలో సీతక్క గతంలో పంట నష్టపోయిన రైతులు చనిపోయిన రైతులకు 20 లక్షల డిమాండ్ చేశారు ఈరోజు 5 లక్షల రూపాయలు ఇవ్వడానికి కూడా కాలయాపన చేస్తున్నారని అన్నారు వెంటనే విపత్తులో అకాల వర్షాలతో మృతి చెందిన నష్టపోయిన వారికి వెంటనే నష్టపరిహారం చెల్లించాలని అన్నారు ఖమ్మంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంత్రిగా ఉండి కూడా రైతులకు యూరియా పంపిణీలో చొరవ చూపలేదని అన్నారు గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు ఏ ఒక్క రైతుకు ఇబ్బందులు కలగలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతును రాజును చేసిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ముందుచూపు లేకపోవడంతో రైతులు యూరియా లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతులను గాలికి వదిలేసారన్నారు. సకాలంలో ప్రభుత్వం స్పందించి త్వరితగతిన రైతులకు యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. చేసే విధంగా ప్రజా ప్రభుత్వం ఉంటుందని ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేరడం లేదన్నారు.

# వరసిద్ధి వినాయకుని ఆశీస్సులు అందరికీ కలగాలి

**కోదాడ టౌన్, సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి):**

వరసిద్ధి వినాయక స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని భవాని నగర్ లో వరసిద్ధి వినాయక స్వామి ఆలయం వద్ద గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యం లో ఏర్పాటుచేసిన అన్నదానాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో స్నేహభావాలు పెం పొందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు తుమ్మలపల్లి భాస్కర్, వేనేపల్లి ప్రసాద్, నర్సిరెడ్డి, తీగల సీతారామయ్య, శ్రీనివాసరావు, రామిరెడ్డి, వెంకటేశ్వర్లు, అజంతా దాతలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు



**నేరేడుచర్ల,సెప్టెంబర్ 05,(ప్రజా జ్యోతి):**

సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల పట్టణ కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో గణేష్ కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గురువారం తాపేశ్వరం లడ్డు,వెండి కలశం,పట్టు వస్త్రాలు,హుండీ,తొలి కొబ్బరికాయ వేలంపాట వేయడం జరిగింది.స్వామివారిని హుండీని రాతికింది సురేష్ రమ్య దంపతులు దక్కించుకున్నారు.అనంతరం కమిటీ నిర్వాహకులు సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో యాద అనిల్, శేఖర్,నాగరాజు,మలిగిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,పొలిశెట్టి వినయ్, కొరాటి రాము,మూలగుండ్ల వెంకట్ రెడ్డి,బసవ కోటేశ్వరరావు, రణబోతు రవి,సూదిరెడ్డి సైదిరెడ్డి, రాయికింది సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు



**గుండాల సెప్టెంబర్ 05(ప్రజా జ్యోతి):**

గుండాల మండల కేంద్రంలోని జమే మజీద్ లో మహమ్మద్ ప్రవక్త జన్మదిన పురస్కరించుకొని ముస్లిం సోదరులు మిలాద్-ఉన్-నబి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా హజ్ కమిటీ మెంబర్ ఎండి షర్ఫుద్దీన్ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త ప్రపంచానికి శాంతి సౌభ్రాత్వాలను సోదర భావాన్ని బోధించారని గుర్తు చేశారు వారి మార్గంలో పనిచేస్తూ ప్రపంచ మానవాళి శ్రేయస్సు కోసం ప్రార్థించాలని సూచించారు మహమ్మద్ ప్రవక్త జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని సన్మార్గంలో నడుస్తూ వారి బోధనల స్వార్థకం చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో మజీద్ సదర్ ఎండి షాబుద్దీన్ మౌలి సాబ్ ఫెరోజ్ సిరాజ్ బురాన్ అబ్బాస్ ఇర్ఫాన్ యాకూబ్ నమాజ్ సఫాన్ బషీర్ బాసిద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యాబుద్ధులు నేర్పిన గురువుకు సన్మానం

మునగాల సెప్టెంబర్ 05 (ప్రజా జ్యోతి):-

గురుపూజోత్సవం సందర్భంగా బరాకతి గూడెం గ్రామానికి చెందిన రిటైర్డ్ ఎంఈఓ ఓరుగంటి రవి ని సామాజిక కార్యకర్త గంధం సైదులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ విద్యాబుద్ధులు నేర్పిన గురువుకు సన్మానించడం చాలా సంతోషంగా ఉంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బరాకతి గూడెం మాజీ సర్పంచ్ డాక్టర్ నరాల రుక్కారావు ,ఎంఎల్ నరసింహారావు ,చెల్లా గురవయ్య తదితరులు పాల్గొన్నారు



# గురువుకు వందనం

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం



**తుంగతుర్తి, సెప్టెంబర్ 5,(ప్రజా జ్యోతి):**

సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. శుక్రవారం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి పురస్కరించుకొని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ ఎర్ర హరికృష్ణ, రిటైర్డ్ ఉద్యోగులు కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, కాస మల్లయ్య, తాళ్లపల్లి యాదగిరి , గుజ్జ రామచంద్రయ్య ,బండారు రామచంద్రయ్య, అబ్బయ్య, మిట్ట గడుపుల పురుషోత్తం, మహిళా ఉపాధ్యాయురాలు ఎల్లబోయిన కృష్ణవేణి, తాళ్ల పెల్లి. విజయలక్ష్మి, లను లైన్స్ క్లబ్ తుంగతుర్తి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సభాధ్యక్షులు లైన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు తల్లాడ కేదారి మాట్లాడుతూ... సమాజంలో ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేని అన్నారు. విద్యార్థులు విద్యలో రాణించాలన్న ఉన్నతమైన ఉద్యోగాలు పొందాలన్నా సన్మార్గంలో పయనించాలన్న ఉపాధ్యాయుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. నేడు ఉపాధ్యాయులను సన్మానించుకోవడం మనందరి అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి లైన్స్ క్లబ్ కోశాధికారి గుండగాని రాము, లైన్స్ క్లబ్ సభ్యులు ఓరుగంటి సుభాష్ ,పులుసు వెంకటనారాయణ , గిరి టైలర్స్, వీరబోయిన రాముల యాదవ్, ఎనగందుల శ్రీను, ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాటికొండ సీతయ్య, మండల అధ్యక్షుడు ఈగ నాగన్న, జిల్లా ఉపాధ్యక్షులు బండారు దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని కులాల మతాల కలయికే భారతదేశం. భక్తి భావాలతో మెలగాలి.

**నడిగూడెం ,సెప్టెంబర్ 5, ప్రజా జ్యోతి:**

అన్ని కులాలు మతాలు వారు భిన్నత్వంలో ఏకత్వంగా కలిసి ఉండేదే భారతదేశమని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్ పర్సన్ వేపూరి తిరపతమ్మ సుధీర్ అన్నారు సోమవారం మండల కేంద్రంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్థానిక వడ్డెర గన్ను ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మన పూర్వీకుల నుండి ఇప్పటివరకు అన్ని కులాలు మతాలవారు కలిసిమెలిసి సోదర భావంతో పండగలు నిర్వహించుకోవడం గౌరవించుకోవటం కొనసాగించటం జరుగుతుందన్నారు గ్రామాలు అభివృద్ధి చెందాలంటే అని కులాల వారిని మతాలవారిని గౌరవించుకుంటే గ్రామంతో పాటు దేశం అభివృద్ధి చెందుతుందని చైర్ పర్సన్ తెలిపారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి మండలంలో రోడ్లతోపాటు మౌలిక సదుపాయాలు కోసం వేల కోట్ల రూపాయలు తీసుకువస్తూ అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారని గ్రామాల్లో ఉన్న వరద కాలువ ఇతర ప్రధాన సమస్యల



పరిష్కారానికి నిధులు కేటాయిస్తారన్నారు అందరికీ అందుబాటులో ఉండి పుట్టిన గ్రామానికి మా వంతుగా సహాయ సహకారాలు అందిస్తూ గ్రామాల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి మార్గం చూపుతామన్నారు గ్రామాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని చైర్ పర్సన్ పిలుపునిచ్చారు కార్యక్రమంలో దేవరంగుల వీరన్న పల్లపు శ్రీను పల్లపు నాగేశ్వరరావు %జూవ్% నాగేశ్వరావు వల్లపు శ్రీను పల్లపు భోపాల్ పల్లపు గోపాల్ పల్లపు వీరబాబు గుండు విజయ రామారావు పందిరి లక్ష్మీనరసిరెడ్డి పెద్ద తిరుమలి చిన్న తిరుమలి సదీప్ గ్వోర్ధన్ శ్రీకాంత్ అరవింద్ నాగరాజు సతీష్ శ్రీను జగన్ గ్రామస్తులు తదితరులు ఉన్నారు

## యూరియా కష్టాలు తీరేది ఎన్నడో

**మునగాల సెప్టెంబర్ 05 (ప్రజా జ్యోతి):-**

యూరియా కోసం అన్నదాతలు పడుతున్న కష్టాలు అన్ని ఇన్ని కావు. శుక్రవారం మునగాల మండలం తాడువాయి సహకార సంఘం సొసైటీ వద్ద పడిగాపులు కాసినా యూరియా దొరకలేదు. ఉదయం 5 గంటలకి వచ్చి క్యూలో నిలబడినా యూరియా దొరకడం లేదు. రైతులు వ్యవసాయ పనులన్నీ వదులుకొని కుటుంబ సమేతంగా వచ్చి చెప్పులు క్యూ లైన్లో పెట్టి యూరియా కోసం నిలుచున్నారు. అయినప్పటికీ యూరియా దొరకడం కష్టంగా మారింది. మునగాల మండల వ్యాప్తంగా యూరియా కోసం రైతులు నానా అవస్థలు పడుతున్నారు. మండలంలోని రైతులు వేసిన పత్తి, వరి పంటకు సరైన సమయంలో యూరియా అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులకు సకాలంలో యూరియా అందించాలని రైతులు వేడుకుంటున్నారు.



## రోడ్డుకు మరమ్మత్తులు చేయండి

### -బీసీ సంఘం మండల ప్రధాన కార్యదర్శి కోలా ఆంజనేయులు

**మునగాల సెప్టెంబర్ 05 (ప్రజా జ్యోతి):-**

మునగాల మండలం తాడువాయ స్టేజి నుండి నేలమర్రి వరకు ఉన్న రోడ్డును రోడ్డు ఇరువైపులా గుంటలు పడి వర్షం పడినప్పుడు నీరు నిలిచి ద్విచక్ర వాహనదారులకు మరియు పాదచారులకు నడవడానికి ఇబ్బందికరంగా మారింది కావున కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి, ఆర్ అండ్ బి అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయించాల్సిందిగా మునగాల మండల బీసీ సంఘం మండల ప్రధాన కార్యదర్శి కోల ఆంజనేయులు డిమాండ్ చేశారు.



# ఎర్రకోట బురుజులపై చెప్పిన మాటను నిజం చేసిన భారత దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ

**గుండాల సెప్టెంబర్ 05 (ప్రజా జ్యోతి):**

గుండాల మండల కేంద్రంలోని బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో పింగళి విజయ్ భాస్కర్ రెడ్డి బిజెపి కార్యాలయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారుపాలు మందులు విద్యా వస్తువులుపైన 0 శాతం జీఎస్టీ ట్రాక్టర్లు ,ఇరిగేషన్ పరికరాలు 5 శాతం జిఎస్టి బైకులు కార్లు ఆటోలు -28 శాతం నుంచి 18 శాతం తగ్గింపు ఎంఎస్ఎంఈ లు స్టార్ట్ అప్ కంపెనీలకు సులభ రిజిస్ట్రేషన్ వేగవంతమైన రిఫండ్లు రైతు నుండి విద్యార్థి వరకు వ్యాపారి నుండి వినియోదారులు వరకు అందరికీ ఊరట నిచ్చే సంస్కరణలు ఇది కేవలం పన్ను సంస్కరణ కాదు వికసిత భారత్ కోసం బలమైన అడుగు ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు జక్కిరెడ్డి మదన్మోహన్ రెడ్డి మండల ఉపాధ్యక్షులు వెంపటి సురేష్ మండల ప్రధాన కార్యదర్శి కాపరి నాగిరెడ్డి బీజేవైఎం అధికార ప్రతినిధి మచ్చ వివాకర్ రెడ్డి మండల్ సోషల్ మీడియా కన్వీనర్ ఆవుల సాయి తేజ కొడపర్తి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.



# విజయమ్మ సేవలను అభినందించిన కలెక్టర్



**మునగాల సెప్టెంబర్ 05 (ప్రజా జ్యోతి):-**

మునగాల మండలం ముకుందాపురం గ్రామంలోని ఇందిరా అనాధ వృద్ధాశ్రమానికి సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఐసిడిఎస్ అధికారులు ఐదుగురు అనాథ వృద్ధ మహిళలను ఆశ్రమానికి తరలించడం జరిగింది. అదేవిధంగా కోదాడ ఆర్డిఓ ఆదేశాలతో ఒక అనాథ మహిళను అనాధాశ్రమానికి తరలించారు. అనాధలకు సేవ చేస్తున్న ఆశ్రమ నిర్వాహకులు పందిరి నాగిరెడ్డి విజయమ్మ ను కలెక్టర్ మరియు అధికారులు అభినందించారు.

## అనుమతి లేని డిజే వాహనం సీజ్,ఆపరేటర్,ఆర్గనైజర్ లపై కేసు నమోదు




**నిడమనూరు, సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి):**

అనుమతి లేని డిజే వాహనాన్ని సీజ్ చేసి ఆపరేటర్, ఆర్గనైజర్ పై కేసు నమోదు చేసిన సంఘటన మండలంలోని బంకాపురం గ్రామంలో గురువారం రాత్రి చోటుచేసుకుంది.నిడమనూరు ఎస్ఐ సురేష్ తెలిపిన వివరాల ప్రకారం వినాయకుడు శోభ యాత్ర కు ప్రభుత్వ ఉత్తర్వులు , పోలీస్ వారి సూచనలు ఉల్లంగించి డిజే,సౌండ్స్ బాక్స్ లు పెట్టి ప్రజలకి ఇబ్బంది కలిగించిన డీజే యాజమాని, డిజే ఆపరేటర్, ఆర్గనైజర్ ల పై శు క్రవారం కేసు నమోదు చేసి డిజే సౌండ్స్ బాక్స్ లు గల వాహనమును సీజ్ చేసినట్లు ఎస్ఐ సురేష్ పేర్కొన్నారు

## అన్నదాన కార్యక్రమం

మునుగోడు సెప్టెంబ05 (ప్రజా జ్యోతి)

మునుగోడు మండల కేంద్రం ఒకటో వార్డు గాంధీనగర్ బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా 9వ రోజు గణనాధునికి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు ఘనంగా చేసి తదనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమానికి మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు సహాయ సహకారాలు అందించి గణనాథుని కృపకు పాత్రులైనారు. ఈ కార్యక్రమంలో జగ్జీవన్ రామ్ యువజన సంఘం సభ్యులు మూలమ్మ దుబ్బ రవి వర్మ,బొల్లెం నరసింహ, దుబ్బ రాజశేఖర్,పందుల రాజేష్,పందుల మారేపల్లి నవీన్,కురుమతి సందీప్, తదితరులు పాల్గొన్నారు.



# నాంపల్లిలో ఘనంగా గణనాథుని నిమజ్జన శోభయాత్ర

**నాంపల్లి, సెప్టెంబర్,05(ప్రజా జ్యోతి)**



గణనాథుని నవరాత్రుల ఉత్సవాలు ముగిసిన సందర్భంగా శుక్రవారం నాంపల్లి మండలంలో గణనాథుని నిమజ్జన శోభయాత్ర కన్నుల పండుగగా నిర్వహించారు. అంతకుముందు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యం, గుగ్గిళ్ళు, పాయసం, సమర్పించారు. మండపాలలో తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు అందుకున్న గణనాథుని లడ్డూ వేలం పాట చేపట్టారు. భక్తులకు అన్న ప్రసాద వితరణ చేపట్టారు. అనంతరం భక్తులు, పెద్దలు, యువత, మహిళలు, చిన్నారులు రంగురంగుల దుస్తులు ధరించి ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆట పాటలు, కోలాటాలతో, టపాసులు తేల్చుతూ ఆనందంతో జై బోలో గణేష్ మహరాజ్ కి జై అంటూ గణనాథుని నామస్మరణతో ఊరేగించి గంగమ్మ వడికి చేర్చారు.

# ప్రకృతి వ్యవసాయమే సంపూర్ణ ఆరోగ్యం

## సామాజిక వ్యవసాయ కార్యకర్త డా,మొలుగూరి గోపయ్య

**గరిడేపల్లి,సెప్టెంబర్ 05(ప్రజా జ్యోతి):**

సమాజంలో ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేస్తేనే ప్రతి ఒక్కరికి సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని సామాజిక వ్యవసాయ కార్యకర్త డా,మొలుగూరి గోపయ్య అన్నారు.శుక్ర వారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంతో పాటు,వెలిదండ, కీతవారిగూడెం,రాయినిగూడెం, కట్టవారిగూడెం గ్రామాలలో ప్రకృతి వ్యవసాయం పై రైతు చైతన్య యాత్ర స్వచ్ఛందంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ 60 ఏళ్లుగా చేస్తున్న రసాయన వ్యవసాయంతో నేలసారం తగ్గిందని భవిష్యత్తులో నేలలు సాగుకు పనికి రాకుండా పోతాయన్నారు.మనుషులకు అనేక ప్రాణాంతక జబ్బులు సోకుతున్నా యన్నారు.రైతుల ఆర్థిక అభివృద్ధితోపాటు భవిష్యత్ తరాల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకుని సేంద్రీయ పద్ధతిలో ప్రకృతి వ్యవసాయం చేయడం మంచిదన్నారు.ప్రతి కుటుంబ ఆరోగ్య అవసరాల కోసం ఎంతో కొంత అయినా ప్రకృతి వ్యవసాయం చేయాలన్నారు.నేల సారం పెరగాలంటే జీవామృతం వాడాలని,చీడ పీడల నివారణకు ఆవు మూత్రం,పేడ ద్రావణం,ఇంకా పలు ద్రావణాలు వాడవచ్చన్నారు.



# గంగమ్మ ఒడికి చేరిన పార్వతీ తనయుడు..

**తుంగతుర్తిలో కన్నుల పండుగగా గణనాథుడి శోభాయాత్ర**

**గణేష్ నిమజ్జనం చూసేందుకు తరలివచ్చిన నగర ప్రజలు**

**దారిపొడువున వెళ్తున్న గణపతులకు దర్శించుకున్న ప్రజలు**

**ఎస్సై క్రాంతి కుమార్ పర్యవేక్షణలో పోలీస్ బందోబస్తు**

**తుంగతుర్తి, సెప్టెంబర్ 5,(ప్రజా జ్యోతి):**

గణేష్ నిమజ్జనం తుంగతుర్తి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో గణేష్ నిమజ్జనం శుక్రవారం వైభవంగా జరిగింది. తొమ్మిది రోజుల పాటు విశేష పూజలు, ఫలహారాలతో స్వామి వారిని భక్తులు పూజించారు. ఉదయం వినాయక మండపాల్లో



నిమజ్జనం రోజు స్వామి వారి ఎదుట ఉంచిన లడ్డూకు వేలం పాట నిర్వహించారు. అనంతరం గణపతి బప్పా మోరియా అంటూ నిమజ్జనానికి విగ్రహాలను తరలించారు.యువతి,యువకులు రంగులు చల్లుకుంటూ, నృత్యాలు చేస్తూ, డీజే శబ్దాల మధ్య విచిత్ర వేషధారణలతో గణేశుడిని వీధుల్లో ఊరేగించారు. గణేశుడి శోభాయాత్రను తిలకించేందుకు వచ్చిన భక్తజనంతో అనంత వీధులు కిక్కిరిసిపోయాయి. తుంగతుర్తి పట్టణ ప్రధాన రోడ్డుకు ఇరువైపులా ప్రజలు వేలాదిగా చేరుకుని అర్ధరాత్రి వరకూ వినాయకుడి శోభాయాత్రను తిలకించారు.ఉదయం నుండి ప్రారంభమైన గణేషుడి శోభయాత్ర, బక్తుల సందడి నడుమ వైభవంగా కొనసాగిని అనంతరం స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు.సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు ఆదేశాల మేరకు ఎస్ఐ క్రాంతి కుమార్ పర్యవేక్షణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు.



# నాణ్యమైన విక్రయాలతో వినియోగదారుల ఆదరణ పొందాలి

## శ్రీ మహాలక్ష్మి ట్రేడర్స్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 05,( ప్రజాజ్యోతి ):**



నాణ్యమైన మన్నికైన వస్తువులు విక్రయించి వినియోగదారుల



ఆదరాభిమానాలు పొందాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని సాగర్ రోడ్డులో నూతనంగా నెలకొల్పిన శ్రీ మహాలక్ష్మి ట్రేడర్స్ ఐరన్,హార్డ్వేర్, సానిటరీ వేర్, టైల్స్, రంగుల దుకాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాణ్యమైన పేరుగాంచిన కంపెనీలకు చెందిన టైల్స్,సానిటరీ వేర్ సామాగ్రిని గత కొన్నేళ్లుగా విక్రయిస్తూ ప్రజల ఆదరాభిమానాలు పొందిన మహాలక్ష్మి ట్రేడర్స్ యజమానులు మా శెట్టి శ్రీహరి, వినయ్ లు మారుతున్న కాలానికి అనుగుణంగా భవనాల ఇంటీరియర్,ఎక్స్టీరియర్ అవసరమైన నూతన డిజైన్లు, నాణ్యమైన రంగులు, విద్యుత్ సామాగ్రి అందించేందుకు కొత్తగా దుకాణాన్ని ప్రారంభించడం అభినందనీయమన్నారు. గతంలో ఈ సామాగ్రి కోసం పెద్ద పట్టణాలను ఆశ్రయించాల్సి ఉండేదని, కానీ మహాలక్ష్మి ట్రేడర్స్ వారు అభివృద్ధి చెందుతున్న మిర్యాలగూడ ప్రజలకు అందుబాటులోకి తేవడం తో సమయం డబ్బులు ఆదా అవుతాయని అన్నారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జాగ్వార్, సెరా కంపెనీ దక్షిణాది ప్రతినిధులు గిరీష్, ఆసిఫ్ లు మాట్లాడుతూ ఇంటర్నేషనల్ స్థాయిలో క్వాలిటీ డిజైన్లు అందించడంలో తమ కంపెనీలు ముందున్నాయని, అయినప్పటికీ సొంతంగా మేక్ ఇండియా స్వదేశీ టెక్నాలజీతో తయారయిన సామాగ్రి అని అన్నారు. వినయ్ ఎలక్ట్రికల్స్ ప్రతినిధి వంశీకృష్ణ, ఆపస్ కలర్స్ కంపెనీ ప్రతినిధి కిషోర్ లు మాట్లాడుతూ స్వదేశీ పరిజ్ఞానంతో అత్యంత నాణ్యంగా తయారైన వస్తువులను ప్రజలు ఆదరించాలన్నారు. ఉమ్మడి జిల్లాలోనే అతిపెద్ద షోరూం ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, గుడిపాటి నవీన్,మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, పాతూరి ప్రసాద్, గంధం రామకృష్ణ, బిజెపి నాయకుడు చిలుకూరి పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేత

**రామన్నపేట,సెప్టెంబర్ 5 ( ప్రజా జ్యోతి)**



మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ నకిరేకంటి మహేష్ రోడ్డు ప్రమాదంలో మరణించారు. విషయం తెలుసుకున్న వెల్లంకి గ్రామ మాజీ ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి మహేష్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి,10,000 (పది వేయిల) రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. పెద్దదిక్కు కోల్పోయిన వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వెల్లంకి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిటిపాముల పెద్దలు, మాజీ సర్పంచ్ తాళ్లపల్లి సత్తిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కనతాల భాస్కర్ రెడ్డి, గోషిక కొండల్ రెడ్డి, గంజి భాస్కర్, ఎడ్ల సురేందర్ రెడ్డి, నకిరేకంటి రవీందర్, నకిరేకంటి ఎల్లయ్య,ఎడ్ల సంజీవరెడ్డి, తాటిపాముల కిరణ్, గోధుమల సోమప్ప మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు....



**మోతె సెప్టెంబర్ 5( ప్రజా జ్యోతి ):**

శుక్రవారం మోతె మండల కేంద్రంలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ నందు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని,అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా నిర్వహించి.ఈ సందర్భంగా హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ చైర్మన్ ఇండ్ల ధనమూర్తి, మాట్లాడుతూ.... వృత్తిని దైవంగా భావిస్తూ, అజ్ఞానం అనే అంధకారాన్ని పారద్రోలి జ్ఞానమనే వెలుగును నింపేదే ఉపాధ్యాయుడని కొనియాడారు, అంతేకాకుండా చదువుల తల్లి సరస్వతి తో పాటు, ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను విద్యార్థులు పూజించాలని కోరారు.ఈ కార్యక్రమం లో కరస్పాండెంట్ గుండ్లపల్లి నాగేశ్వరరావు, డైరెక్టర్ ఇండ్ల అనిల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యువజన జేఏసీ ఆధ్వర్యంలో గణపతి హోమం

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి)**

పట్టణ కేంద్రంలోని యువజన జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రోజున గణపతి హోమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితుల మంత్రోచ్చారణలతో శాస్త్రోక్తంగా పూజ కార్యక్రమలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కర్నాటి రవీందర్, మాజీ కౌన్సిలర్ గుండు మధు, యువజన జివస్సి నాయకులు భోగ కిరణ్, గుండు సూర్యనారాయణ, భోగ మధు, గంజి రాజు, సబ్బాని అశోక్, వలం దాస్ అమరేందర్, మహేందర్, వివేక్, రాము తదితరులు పాల్గొన్నారు.



# గణపయ్య బై..... బై

**-ఘనంగా గణేష్ నిమర్జన కార్యక్రమం**

**మునగాల సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి):-**

మునగాల మండలం జగన్నాధపురం గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుడి నిమర్జనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని చెరువులో ప్రశాంత వాతావరణంలోగణనాథుని నిమజ్జనం చేశారు. నిమజ్జన కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ కార్మికులు మరియు ఆశ వర్కర్ గుడిపూడి భాగ్యలక్ష్మి పర్యవేక్షణలో నిమజ్జన కార్యక్రమం జరిగింది. ఈ నిమర్జనం కార్యక్రమంలో బొల్లం సత్యనారాయణ ,ఎల్లయ్య , అంజయ్య, సైదులు, రవి ఆంజనేయులు, ఎస్ కే సయ్యద్ ,జానీ, ఖదీజా బేగం ,ఎస్కే సైదాబీ, షేక్ మదర్ సాహెబ్, భీమా బోయిన లింగయ్య ,తదితరులు పాల్గొన్నారు.



# గణేష్ నిమజ్జనం లో గాయపడ్డ పసునాది మోహన్ ను ఆదుకోవాలి

## ఎం డి ఇంతియాజ్ నేషనల్ హ్యూమన్ రైట్స్ యాదాద్రి జిల్లా అధ్యక్షులు

భువనగిరి,సెప్టెంబర్ 5 (ప్రజాజ్యోతి)యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని పెద్దచెరువు లో శుక్రవారం ఉదయం మూడు గంటలకు,జరిగిన గణేష్ నిమజ్జనం లో గాయపడ్డ పసునాదిమోహన్ ను ప్రభుత్వం ఆదుకోవాలని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్,నేషనల్ హ్యూమన్ రైట్స్,పోకల సాయి కుమార్ నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు ఎం డి ఇంతియాజ్ లు డిమాండ్ చేశారు. శుక్రవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. భువనగిరి మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని,భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వారు కోరారు. భువనగిరి పెద్ద చెరువు వద్ద గణేష్ నిమజ్జనం కోసం చేసిన ఏర్పాట్లు అసంపూర్తిగా ఉన్నాయని,కేవలం ఒక క్రేన్ ను మాత్రమే నిమజ్జనం కొరకు ఏర్పాటు చేయడం, క్రేన్ నిర్వహణ సక్రమంగా లేక పోవడంతోనే ప్రమాదం సంభవించినట్లు వారు అభిప్రాయపడ్డారు. భువనగిరి కి చెందిన పసునాది మోహన్ కడు పేదవాడని,రోజూ కూలికి వెళితేనే కుటుంబం



గడుస్తుం దని,మోహన్ కు భార్య,ఇద్దరు చిన్న పిల్లల ఉన్నారని, భువనగిరి ఎమ్మెల్యే కుంబం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ మరియు ఇతర అధికారులు మానవతా హృదయంతో మోహన్ కుటుంబాన్ని ఆదుకోవాలని వారు కోరారు.భువనగిరి పెద్ద చెరువు వద్ద జరిగిన గణేష్ నిమజ్జన ప్రమాదం పై సమగ్ర విచారణ జరిపించాలని, ప్రమాదానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# వీర తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి : సి పి ఐ

**నార్కట్ పల్లి సెప్టెంబర్ 5 ( ప్రజా జ్యోతి ):**

నిజాం నిరంకుశ పాలనను అంతం చేయడానికి జరిగిన తెలంగాణ సాయుధ పోరాట వాస్తవాలను నేటి తరానికి తెలియజెప్పేందుకు కాలేజీల్లోసదస్సులు,సెమినార్లను సెప్టెంబర్ 11 నుండి 17 వరకు నియోజకవర్గ స్థాయిల్లో కార్యక్రమాలు చేపట్టాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లోడింగ్ శ్రవణ్ కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం సిపిఐ నకిరేకల్ నియోజకవర్గ కౌన్సిల్ సమావేశం పట్టణంలోని జిఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో పార్టీ మండల కార్యదర్శి పెండ్యాల శంకర్ అధ్యక్షతన నిర్వహించారు.. ఈ సమావేశంలో శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ స్వేచ్ఛ తెలుగు భాష వెట్టి చాకిరి విముక్తి కొరకు జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో 4500 మంది బలిదానం అయింది కేవలం సిపిఐ, ఆర్య సమాజానికి చెందిన నాయకులేనని ఆయన పేర్కొన్నారు. , కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అమెరికా అధ్యక్షుడు ట్రంపు ఆదేశాలను అమలు చేస్తూ సుంకాల పేరుతో దేశానికి హాని చేసే సామ్రాజ్యవాదులకు మడుగులొత్తడం సరైనది కాదని విమర్శించారు.రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయించకుండా గవర్నర్ల పేరుతో మోసం పార్టీల వైఖరిని




ప్రజలు ఎండగట్టాలని ఆయన కోరారు. బీసీ జనాభా లెక్కలను రాష్ట్ర ప్రభుత్వం బహిర్గతపరచాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఐ చిట్యాల మండల కార్యదర్శి ఎండి అక్బర్,నకిరేకల్ మండల కార్యదర్శి గౌని లక్ష్మీ నరసయ్య, కేతపల్లి మండల కన్వీనర్ వి రాజు, గీత పనివారల సంఘం జిల్లా కార్యదర్శి బొడిగె సైదులు, నియోజకవర్గ ప్రజాసంఘాల నాయకులు జిల్లా సత్యం, వెంపటి శ్రీనివాస్,వంగాల నాగయ్య ,బోడ మల్లేష్ ,దేవేందర్ ,శ్రీపతి స్వామి ,దుబ్బ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# అర్చకునికి ఘనంగా సన్మానం



**నార్కట్ పల్లి, సెప్టెంబర్ ( ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని తిరుమల గిరి గ్రామంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గణపతి పూజ తరువాత అన్నప్రసాదాలు తరువాత నవరాత్రుల లోపూజలు సక్రమం గా చేసినందుకు తిరుమలగిరి భక్త బృందం మరియు గ్రామ మాజీ సర్పంచ్ బోడ ఎల్లమ్మ శ్రీనివాస్ లు గ్రామ అర్చకులు బ్రహ్మశ్రీ ఉత్తరపల్లి నరసింహచార్యులకు మణికంఠ చార్యులకుఘనంగా సన్మానం చేసి ఆశీర్వచనం తీసుకున్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బోడ ఎల్లమ్మ శ్రీనివాస్ బొడ వినయ్ బాబు బోడ రవి బోడ కాశయ్య సోమయ్య శంకర్ భక్తులు పాల్లో న్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**వలిగొండ సెప్టెంబర్ 05(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

మండల కేంద్రంలో శుక్రవారం మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు పెరమండ్ల యాదగిరి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భముగా సావిత్రి బాయ్ పూలె చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతీయ సంఘ సంస్కర్త ఉపాధ్యాయిని రచయిత్రి ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన త్యాగ ధనురాలు అని అన్నారు. ఆమె కులమత బేధాలకు అతీథంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి అని అన్నారు ఈ కార్యక్రమంలో వలిగొండ మండల ప్రధాన కార్యదర్శి కాశ మల్లా శేఖర్,బల్లెపు కృష్ణ స్వామి,దాసరి లింగస్వామి, రాపోలు పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# రైతులకు యూరియా అందించలేని దుస్థితిలో రేవంత్ ప్రభుత్వం

## బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి

**గరిడేపల్లి,సెప్టెంబర్ 05(ప్రజా జ్యోతి):**

రైతులకు యూరియా అందించలేని దుస్థితిలో రేవంత్ ప్రభుత్వం ఉందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు,హుజూర్ నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం గరిడేపల్లి మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ 10 సంవత్సరాల కాలంలో రైతులు వ్యవసాయం పండుగలా చేశారని,ముందుగానే 10 లక్షల టన్నుల యూరియా కొనుగోలు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేశాడని అన్నారు. ప్రభుత్వానికి ముందస్తు ప్రణాళిక లేకపోవడంతో రైతులు యూరియా కోసం రోడ్డున పడుతున్నారని ఆరోపించారు.20 నెలల పాలనలో ప్రభుత్వం ఏం సాధించిందని ప్రశ్నించారు? రైతుబంధు ఐదుసార్లు ఇవ్వవలసి ఉండగా రెండుసార్లు ఇచ్చారని,రైతు బీమా పథకానికి ప్రీమియం చెల్లించకుండా తూట్లు పొడిచారని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పల్లె ప్రగతికి 23 వందల కోట్లు కేటాయిస్తే నేడు గ్రామాల్లోని పాలన పడకేసిందన్నారు.పోలీసులు శాంతి భద్రతలను వదిలేసి సివిల్ తగాదాలలో తలదూర్చి రాజకీయం చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు.పోలీసులు రాజ్యాంగం ప్రకారం డ్యూటీ చేయాలని, తమ తీరు మార్చుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు.యూరియా ని రైతులకు 5 వందల రూపాయలకు బ్లాక్ మార్కెట్ అమ్ముతుంటే వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు అన్నారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నియోజకవర్గంలో రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడుతున్నారని,266 యూరియాను 500 రూపాయలు బ్లాక్లో అమ్ముతుంటే మంత్రి ఉత్తమ్ ఎందుకు స్పందించట్లేదని ఆయన ప్రశ్నించారు? పోలీసులు అమాయకులపై అక్రమ కేసుల బనాయింపుపై ఎస్పీ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని,ఇదే పద్ధతి కొనసాగితే మంత్రి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు.42 శాతం బీసీ రిజర్వేషన్ చట్టబద్ధంగా అమలు చేసి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.అనంతరం ఇటీవల మృతి చెందిన కొత్తగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మాజీ సర్పంచ్ నకిరకంటి ప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సమావేశంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గుగులోతు కృష్ణ నాయక్, హుజూర్నగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి,హుజూర్నగర్ సీనియర్ నాయకులు కేఎల్ఎన్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ వెంకటరమణారెడ్డి,మాజీ సర్పంచ్ కీతా రామారావు,మాజీ ఎంపీటీసీ కడియం స్వప్నవెంకట్ రెడ్డి, పొలంపల్లి ఆనంద్ బాబు,తెలపాటి నరేష్,నట్టే సైదయ్య,పెండెం వీరయ్య,చామకూరి అంజి,మండవ నాగేశ్వరావు,బండ్ల గోపాల్ రమేష్, రాజ మహమ్మద్,నరేందర్, బొల్లెపల్లి కాశయ్య,గడ్డం యాదగిరి రెడ్డి,అంజయ్య,నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



# వినాయక నిమజ్జనాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి



**వలిగొండ సెప్టెంబర్ 05(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

వినాయక నిమజ్జనాలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని చౌటుప్పల్ ఏ సి పి మధుసూదన్ రెడ్డి అన్నారు. అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని అక్కా చెల్లెళ్ళ చెరువు వద్ద ఏర్పాటుచేసిన వినాయక నిమజ్జన ఘాట్ ను అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించి మాట్లాడుతూ వినాయక నిమజ్జనాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని, నిర్వాహకులకు, భక్తులకు వివిధ సౌకర్యాలు కల్పించాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై యుగేందర్ , పంచాయతీ కార్యదర్శి నాగరాజు, బాబు,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహేష్ కు ఘన నివాళులు

రామన్నపేట సెప్టెంబర్ 05 ప్రజా జ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం వెల్లంకి వెల్లంకి గ్రామానికి చెందిన నకిరేకంటి మహేష్ నిన్న జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించాడా విషయం విషయం తెలుసుకొని యాదాద్రి భువనగిరి జిల్లా నుండి బాధిత కుటుంబాని కలిసి పరామర్శించి నివాళులర్పించడం జరిగింది, జిల్లా ఫోటోగ్రాఫర్స్ సంక్షేమ సంఘం నుండి 5000/- రూపాయలు తక్షణ సహాయం అందించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి భీమిడి మాధవ రెడ్డి , యాదాద్రి జిల్లా అధ్యక్షులు భోగ చంద్రశేఖర్ , జిల్లా ప్రధాన కార్యదర్శి చిల్లా హరి రెడ్డి , జిల్లా గౌరవాధ్యక్షులు బొమ్మగాని గణేష్ , జిల్లా ప్రచార కార్యదర్శి సంతోష్ కుమార్, జిల్లా సలహాదారుడు, జింక స్వామి, రామన్నపేట మండల అధ్యక్షులు మేడ బోయిన ఉపేందర్ ,రుద్ర గణేష్ నాగటి యాదయ్య ,రమేష్, సంజీవ, అశోక్ బాబు, సీనియర్ ఫోటోగ్రాఫర్స్ తదితరులు పాల్గొన్నారు.



# మేకల దొడ్డి పై కుక్కల దాడి.....

రాజాపేట, సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి)



ఉత్తర తెలంగాణలో అతివృష్టితో మృతి చెందిన వారికి 25 లక్షలు, పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 30000 చెల్లించాలని, ప్రతిపక్షంలో ఉన్న సమయంలో రేవంత్ రెడ్డి సీతక్క ప్రస్తుత వ్యవసాయ శాఖ మంత్రి అన్న మాటలను గుర్తు చేసిన ప్రభుత్వ మాజీ విప్, ఆలేరు మాజీ శాసనసభ్యులు గొంగిడి సునీత డిమాండ్ చేశారు. శుక్రవారం రాజాపేట మండల కేంద్రంలో యువ సంకల్ప యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద ప్రభుత్వ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బి ఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మీరు డిమాండ్ చేసినదే ఇప్పుడు చెల్లించాలని అన్నారు. సీతక్క ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మూటలు మోస్తూ సాయం చేస్తున్నట్టు సోషల్ మీడియాలో ప్రచారం చేసుకున్నారని మంత్రి అయ్యాక మూటలు తీసుకొని ప్రజలకు సాయం ఎందుకు చేయడం లేదని ఆమె ప్రశ్నించారు. మంత్రులందరూ క్షేత్రస్థాయిలో పర్యటించాలని డిమాండ్ చేశారు. మండల అధ్యక్షులు సట్టు తిరుమలేశ్, సంధిల భాస్కర్, మధుసూదన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, బెడిదే వీరేశం, గోపగని యాదగిరి, మార్ల నాగరాజు, మేక వెంకట్ రెడ్డి, ములుగు సోమ లింగం, జశ్వంత్, దొంకెన మహేందర్, అంకటి సుదర్శన్, గుర్రం నర్సింహులు, గజ్జెల రాజు, రాములు నాయక్, లక్ష్మన్ నాయక్, బాలకృష్ణ, వెంకటేశం లు పాల్గొన్నారు..

# కారు ఢీకొని వ్యక్తి మృతి

రామన్నపేట,సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి)



కారు ఢీకొట్టడంతో వెల్లంకి గ్రామానికి చెందిన వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన నకిరేకంటి మహేశ్వర్ (45) ఫోటోగ్రాఫర్ గా పని చేస్తూ జీవనం గడుపుతున్నాడు. ఇతనికి భార్య ఒక కుమారుడు,కుమార్తె ఉన్నారు. వృత్తిలో భాగంగా గురువారం రామన్నపేటకు తన ద్విచక్ర వాహనంపై బయలుదేరాడు. సిరిపురం గ్రామ శివారులో పామాయిల్ తోట వద్దకు 10 గంటల సమయంలో అతివేగంగా అజాగ్రత్తగా వచ్చిన షిఫ్ట్ డిజైర్ కారు డ్రైవర్ అతన్ని వెనక నుండి ఢీకొట్టడంతో వాహనం పై నుండి కింద పడిపోయి తలకు బలమైన గాయాలు తగిలాయి. దీంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందాడు. శుక్రవారం అతని భార్య నకిరేకంటి అవంతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# గంగమ్మ ఒడికి చేరిన పార్వతీ తనయుడు..

బట్లకల్వా గ్రామంలో కన్నుల పండుగగా గణనాథుడి శోభాయాత్ర

గణేష్ నిమజ్జనం చూసేందుకు తరలివచ్చిన నగర ప్రజలు

దారిపొడువున వెళ్తున్న గణపతులకు దర్శించుకున్న ప్రజలు

ఎస్సై ఇరుగురవి పర్యవేక్షణలో పోలీస్ బందోబస్తు

మునుగోడు, సెప్టెంబర్ 5,(ప్రజా జ్యోతి):



గణేష్ నిమజ్జనం మునుగోడు మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో గణేష్ నిమజ్జనం శుక్రవారం వైభవంగా జరిగింది. తొమ్మిది రోజుల పాటు విశేష పూజలు, ఫలహారాలతో స్వామి వారిని భక్తులు పూజించారు. ఉదయం వినాయక మండపాల్లో నిమజ్జనం రోజు స్వామి వారి ఎదుట ఉంచిన లడ్డూకు వేలం పాట నిర్వహించారు. అనంతరం గణపతి బప్పా మోరియా అంటూ నిమజ్జనానికి విగ్రహాలను తరలించారు.యువతి,యువకులు రంగులు చల్లుకుంటూ, నృత్యాలు చేస్తూ, డప్పులశబ్దాల మధ్య విచిత్ర వేషధారణలతో గణేశుడిని వీధుల్లో ఊరేగించారు. గణేశుడి శోభాయాత్రను తిలకించేందుకు వచ్చిన భక్తజనంతో అనంత వీధులు కిక్కిరిసిపోయాయి. బట్లల కాల్వావాసులు మునుగోడు ప్రధాన రోడ్డుకు ఇరువైపులా ప్రజలు వేలాదిగా చేరుకుని అర్ధరాత్రి వరకూ వినాయకుడి శోభాయాత్రను తిలకించారు. ఉదయం నుండి ప్రారంభమైన గణేషుడి శోభయాత్ర, బక్తుల సందడి నడుమ వైభవంగా కొనసాగిని అనంతరం స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆరేళ్లసైదులు జిట్టగోనివెంకటేశం, నారగోనియాదయ్య, మారయ్య,గణేష్, లింగస్వామి, శేఖర్, బిందు, మరియు చిన్నారులు మరియు తదితరులు పాల్గొన్నారు

# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



మఠంపల్లి సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి

మఠంపల్లి మండల కేంద్రంలో శుక్రవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చిత్రపటాన్ని బిజెపి మండల నాయకులు పాలాభిషేకం చేశారు.ఇటీవల కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ స్లాబ్ రేట్లు తక్కువ చేయడంతో పేద ప్రజల ఆర్థిక భారం ఊరట కలిగిస్తుందని,అలాగే మధ్యతరగతి పేద ప్రజలు ఆర్థికంగా స్థిరంగా ఉంటారని, మన ప్రధానమంత్రి పేద, మధ్యతరగతి పక్షపాతి అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా గిరిజన మోర్చా నాయకులు బానోతు రంగనాయక్,బిజెపి మండల మాజీ అధ్యక్షులు దుండిగళ్ల ఎల్లయ్య,మండల ప్రధాన కార్యదర్శి రావుల హుసేన్ గౌడ్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు ఆరాల సైదులు, మరియు హుసేన్ నాయక్, ఆరాల అంజి పాల్గొన్నారు.

# సాగర్ కాలువలో తండ్రి కొడుకులు గల్లంతు

వినాయక నిమజ్జన వేడుకల్లో ఘటన

ప్రమాదానికి సంబంధిత అధికారుల నిర్లక్ష్యమే కారణమా?.

అనాధగా మిగిలిన కూతురు.

ఆగా మోత్కూర్ గ్రామంలో విషాద ఛాయలు

సంఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే.

వేములపల్లి సెప్టెంబర్ 05 ప్రజా జ్యోతి :-

గణపతి నవరాత్రి ఉత్సవాలు ముగించుకొని ఊరేగింపుతో వచ్చిన నిమజ్జనోత్సవం లో ప్రమాదం సంభవించి తండ్రి కొడుకులు గల్లంతయ్యారు . ఈ హృదయ విషాదకర సంఘటన శుక్రవారం వేములపల్లి మండల కేంద్రంలోని సాగర్ ఎడమ కాలువ లో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మాడుగులపల్లి మండలం ఆగామోత్కూర్ గ్రామానికి చెందిన పున్న సాంబయ్య (45), అతని కుమారుడు పున్న శివమణి(20) గ్రామస్తులు, వినాయక కమిటీ సభ్యులతో కలిసి వినాయకుని తీసుకొని నిమజ్జనానికి సాగర్ ఎడమ కాలువ వద్దకు చేరుకున్నారు. అక్కడ వినాయకుడిని నిమజ్జనం చేశారు. అనంతరం స్నానం చేయడానికి కాలువలోకి దిగిన తండ్రి సాంబయ్య ప్రమాదవశాత్తు కాలుజారి కాలువలో పడిపోయారు. కుమారుడు అతడిని రక్షించే ప్రయత్నం చేయగా, ఈ క్రమంలో తండ్రి, కుమారుడు నీటి ప్రవాహానికి గల్లంతయ్యారు. రెస్క్యూ టీం తో తండ్రి కొడుకుల కొరకు గాలింపు చర్యలు చేపట్టారు. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

కరువైన భద్రత ఏర్పాట్లు

నిమజ్జన ప్రాంతంలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నామమాత్రంగా కొంతమందిని మాత్రమే సిబ్బందిని నియమించారని తెలిపారు. సరైన వేతనం ఇవ్వడం లేదని , భోజన సదుపాయం కూడా కల్పించడం లేదని అందుకే విధులకు రావడంలేదని గజఈతగాళ్ళు తెలిపారు. గజ ఈతగాళ్లు లేకపోవడం వల్లనే వారిని కాపాడలేకపోయినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

అనాధగా మిగిలిన కూతురు:

ప్రమాదానికి గురైన సాంబయ్యకు కూతురు, కొడుకు ఉన్నారు. కొడుకు శివ ఐటిఐ చదువుతుండగా, కూతురు తుంగపాడు గురుకుల పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. కూతురు చిన్న వయసులోనే తల్లి చనిపోయింది. తండ్రి వంట మాస్టర్ గా పనిచేస్తూ జీవనం పోషిస్తున్నాడు. తండ్రి, అన్నా చనిపోవడంతో అమ్మాయి అనాదగా మిగిలిందని గ్రామస్తులు విచారం వ్యక్తం చేశారు.

ప్రమాద స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్, డి.ఎస్.పి:

ప్రమాదం చోటు చేసుకున్న విషయం తెలియగానే ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, సబ్ కలెక్టర్ అమిత్ నారాయన్ ,డిఎస్పి రాజశేఖర్ రాజు ప్రమాద స్థలానికి చేరుకొని పరిశీలించారు. వినాయక నిమ్మజ్జన వేడుకల్లో ఎలాంటి ప్రమాదం చోటుచేసుకోకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. గల్లంతు అయిన వారి కోసం సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

వీరు వెంట సిఐ పి .ఎన్.డి ప్రసాద్, ఎస్సై వెంకటేశ్వర్లు ,ఎమ్మార్వో హేమలత తదితరులు ఉన్నారు.

# రైతన్నలకు తప్పని యూరియా తిప్పలు

నాంపల్లి, సెప్టెంబర్, 05 (ప్రజా జ్యోతి):

మండల కేంద్రంలో ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం వద్ద శుక్రవారం రైతులు యూరియా కోసం ఉదయం తెల్లవారుజాము నుంచి సాయంత్రం వరకు పడిగాపులు కాస్తూ నిలబడి యూరియా కోసం రైతన్నలకు తిప్పలు తప్పలేదు. పట్టా పుస్తకాలు జిరాక్స్ లతో పేర్లు నమోదు చేయించుకుని క్యూ లైన్ లో నిలబడడానికి గుంపులు గుంపులు చేరారు. పొలంలో పంటకు సస్యరక్షణ చేస్తూ శ్రమించాల్సిన రైతన్న యూరియా కోసం రోడ్డుపై కష్టపడుతున్నారు. రోజుల తరబడి యూరియా కోసం రైతన్నలు ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని రైతన్నలు వాపోయారు. మరోపక్క శుక్రవారం గణేష్ నిమజ్జనానికి ఏర్పాట్లు చేసుకోవాలని, యూరియా కోసం ఇక్కడ వేచి ఉండాల్సి వస్తుందని రైతన్నలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రైతులకు సరిపడే యూరియా అందుబాటులోకి తెచ్చేలా సంబంధిత అధికారులు చొరవ చూపాలని రైతన్నలు కోరారు.



# బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**మునుగోడు సెప్టెంబ05 (ప్రజా జ్యోతి)**

మునుగోడు మండల కేంద్రం ఒకటో వార్డు గాంధీనగర్ బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా 9వ రోజు గణనాథునికి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు ఘనంగా చేసి తదనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమానికి మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు సహాయ సహకారాలు అందించి గణనాథుని కృపకు పాత్రులైనారు. ఈ కార్యక్రమంలో జగ్జీవన్ రామ్ యువజన సంఘం సభ్యులు మూలమ్మ దుబ్బ రవి వర్మ,బొల్లేం నరసింహ, దుబ్బ రాజశేఖర్,పందుల రాజేష్,పందుల శ్రీను,పందుల తిరుపతి, మారేపల్లి రాకేష్,పోలే అరుణ్,గడ్డం లింగస్వామి, మారేపల్లి నవీన్,కురుమతి సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**-ఉపాధ్యాయుల సేవలు వెలకట్ట లేనివి**

**-ప్రైవేట్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా**

**-టీపీటీఏ రాష్ట్ర అధ్యక్షులు నాగరాజు యాదవ్**

హుజూర్ నగర్, సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి): ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ (టిపిటిఏ) రాష్ట్ర అధ్యక్షులు గొట్టే నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో ప్రైవేట్ ఉపాధ్యాయులను శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు గొట్టే నాగరాజు యాదవ్ మాట్లాడుతూ కరోనా విపత్కర పరిస్థితుల్లో ఎన్నో కష్టాలను ఎదుర్కొని, విద్యార్థుల భవిష్యత్తును కాపాడిన ప్రైవేట్ టీచర్ల సేవలు వెలకట్టలేనివి అన్నారు. సమాజానికి వెలుగునిచ్చే గురువులను గుర్తించి సత్కరించుకోవడం తమ బాధ్యతగా స్వీకరిస్తామని అన్నారు. ప్రైవేట్ టీచర్ల సమస్యల పరిష్కారానికి, వారి హక్కుల సాధనకు టీపిటీఏ నిరంతరం కృషి చేస్తుందన్నారు.కార్యక్రమంలో భాగంగా, విద్యా రంగంలో సుదీర్ఘకాలం సేవలందించిన పలువురు సీనియర్ ఉపాధ్యాయులను సన్మానించారు. పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ తమను గుర్తించి గౌరవించినందుకు టీపీటీఏ కు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మన్నెం నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి మందుల రాంబాబు, ఈసీ మెంబర్ పింగళి నర్సిరెడ్డి, నియోజకవర్గ ఉపాధ్యక్షులు కృష్ణకుమారి, నాగేంద్రబాబు, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కవిత, విజయ్ కుమార్, పిల్లి ఆనంద్, కమిటీ సభ్యులు సునీత, వెంకటేశ్వర్లు, సింగం నాగమణి, రాకేష్ , శ్రీనివాస్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# గంగమ్మ ఒడికి.. గణపయ్యలు

## 14వ మైల్ ఎడమ కాలువ వద్ద భారీగా నిమజ్జనాలు

## నిమజ్జనం కోసం ప్రత్యేక ఏర్పాట్లు





**హాలియా,సెప్టెంబర్5(ప్రజా జ్యోతి) :**

గణేష్ నవరాత్రి ఉత్సవాలు ముగించుకొని శుక్రవారం కోలాటాలు బ్యాండ్ చప్పుళ్ళు తీన్మార్ స్టెప్పుల నడుమ లబోదరుడిని భక్తి శ్రద్ధలతో తరలించి గంగమ్మ ఒడికి చేర్చారు. మండల వ్యాప్తంగా గణేష్ విగ్రహాల శోభయాత్ర, నిమజ్జనం కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. నల్గొండ పట్టణంతో పాటు అనుముల పెద్దవూర నిడమనూరు మండలాలనుండి వినాయక విగ్రహాలు 14వ మైల్ (ఆలీనగర్) సాగర్ ఎడమ కాలువ వద్ద నిమజ్జనాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.రెవెన్యూ,మున్సిపల్, పంచాయతీ రాజ్,పోలీస్, అగ్నిమాపక,మత్స్యశాఖ,ఆర్ అండ్ బి,ట్రాన్స్ కో,ఎన్ఎస్పి తదితర శాఖల అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేశారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాటు చేశారు.

**నిమజ్జన ప్రాంతాన్ని పరిశీలించిన జిల్లా అదనపు ఎస్పీ**

మండలంలోని 14వ మైల్ సాగర్ ఎడమ కాలువ వద్ద గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని జిల్లా అదనపు (అడ్మిన్) ఎస్పీ గొల్ల రమేష్ శుక్రవారం సాయంత్రం పరిశీలించారు.విగ్రహాలను కాలువలో నిమజ్జనం చేసేందుకు భారీ క్రేన్ ఏర్పాటు చేశామని యువకులు ఉత్సవ కమిటీ సభ్యులు అధికారులకు సహకరించాలని సూచించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు.నల్లగొండ పట్టణంతోపాటు సమీప గ్రామాల నుండి వందలాది విగ్రహాలు వచ్చే అవకాశం ఉందని రాత్రి అంతా నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ రఘు, మున్సిపల్ కమిషనర్ యం. రామదుర్గా రెడ్డి,సిఐ దేవి రెడ్డి సతీష్ రెడ్డి ఎస్సై లు బండి.సాయి ప్రశాంత్,ఉప్పు సురేష్ అర్ ఐ నవీన్ కుమార్ పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రైతులకు క్షమాపణ చెప్పాలి

## హుజూర్నగర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఒంటెద్దు నరసింహారెడ్డి

## యూరియా అందించనందుకు రైతులకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్

## స్థానిక సంస్థల ఎన్నికలను తక్షణం నిర్వహించాలి

## రైతన్నలకు అండగా పోరాటం చేస్తామని బిఆర్ఎస్ భరోసా

**చింతలపాలెం సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి) :**

యూరియా అందించనందుకు రైతులకు వెంటనే క్షమాపణ చెప్పాలని హుజూర్నగర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఒంటెద్దు నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. యూరియా సమస్యపై ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. రైతులు యూరియా కోసం కష్టాలు పడుతుంటే ప్రభుత్వం స్పందించడం లేదు. కొంచెం గట్టిగా అడిగితే పోలీసులను రైతుల ఇళ్లకు పంపిస్తున్నారు. సీజన్‌లో ఎంత యూరియా అవసరమో అంచనా వేయలేని ప్రభుత్వం అధికారంలో ఉండటం రైతులకు దురదృష్టకరమని అని ఆయన మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో రైతు బంధు, రైతు బీమా, కిట్లు, పల్లె ప్రగతి వంటి పథకాలతో వ్యవసాయం ఉత్సాహంగా సాగిందని. ప్రతి ఏడాది ఫిబ్రవరి, మార్చిలోనే యూరియా టెండర్లు పిలిచి ముందస్తుగా ప్రణాళిక చేసేవారు. కానీ ఇప్పుడు రైతులు పిఏసిఎస్ సెంటర్ల వద్ద క్యూలో నిలబడుతున్నారు. చదువు మానిన పిల్లలు కూడా తల్లిదండ్రులతో పాటు కష్టాలు పడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పై కూడా నరసింహారెడ్డి విమర్శలు గుప్పించారు. "హుజూర్నగర్ నియోజకవర్గంలో యూరియా సరఫరా సక్రమంగా జరుగుతోందా? సీఎం కావాలన్న కోరికతో ఇసుక, మద్యం దందాలు, స్టేషన్ పైరవీల నుంచి వచ్చిన కమిషన్లను హైకమాండ్‌కు పంపే ఉత్తంకుమార్ రెడ్డి రైతుల బాధలు తెలుసుకున్నారా?" అని ఆయన ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికలను 42% బీసీ రిజర్వేషన్‌తో చట్టబద్ధంగా నిర్వహించాలి. అక్రమ అరెస్టులు, కేసులు ఆపాలి. పంచాయతీల్లో పోలీసుల జోక్యం నిలిపేయాలి. ఈ ప్రభుత్వ అవినీతి, అణచివేతలన్నింటిని రాసుకుంటున్నాం. రాబోయే మా ప్రభుత్వం వడ్డీతో సహా జవాబు చెబుతుందని నరసింహారెడ్డి హెచ్చరించారు. ఈ సమావేశంలో కేఎల్ఎన్ రెడ్డి, హుజూర్నగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, చింతలపాలెం మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు మధిర సత్యనారాయణ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పోల్నేడి శ్రీనివాస్, దొండపాడు గ్రామ అధ్యక్షుడు పోతంశెట్టి శ్రీనివాసరావు, నాయకులు షేక్ మైబెల్లి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ యాదవ్, కందుల శ్రీనివాస్ రెడ్డి, గోవింద్ రెడ్డి, లాలయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

